# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 26.05.2017.**

## డబ్బులు ఆశ చూపించి ఒక యువతిని బలాత్కారం చేసిన కేసులో నిందితుడు అరెస్టు

ది.24.05.2017న కొత్తపేట, కోమల విలాస్ సెంటర్, సుబ్రహ్మన్యేస్వర స్వామి గుడి మెట్లవద్ద నివాసం ఉంటున్న ఒక మహిళ తనను గుణదల, గంగిరెద్దులదిబ్బకు చెందిన కఠారి రంగ బాబు (28సం॥) అను అతను తన ఆటోలో ది.14.05.2017 వ తేదీన కేసరపల్లి, ముస్తాబాద్ రోడ్డులో గల పొలాల్లోకి తీసుకుని వెళ్ళి బలవంతంగా లోబరుచుకుని బలాత్కారం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసు వారు కేసు నమోదు చేసి, విచారించి నిందితుడు అయిన కఠారి రంగ బాబు (28సం॥)ను ఈ రోజు అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్టు చేయడమైనది.

వివరాల్లోకి వెళ్ళితే..... గత కొంత కాలంగా ఫిర్యాది ఆమె భర్త ఇద్దరు కలసి బైండింగ్ షాపులో పనిచేసుకుంటూ జీవిస్తున్నారు. మూడు నెలల క్రితం ప్రమాధవశాత్తు ఆమె భర్తకు వెన్ను పూసకు గాయం కావడం వలన ప్రస్తుతం కొత్త గవర్నమెంట్ హస్పటల్ నందు చేర్పించి చికిత్స చేయించుచున్నది. ఆమె భర్తకు చికిత్స చేయుటకు డబ్బులు చాలక ఆమె భంధువులను ఆమెకు తెలిసినవారిని సాయం అడగగా సాయం అందలేదు. ది.14.05.2017న సాయంత్రం 6 గంటల సమయంలో పిర్యాది ఇంటి నుండి బయలుదేరి చల్లపల్లి బంగ్లా దగ్గర ఆటో దిగి అక్కడ నుండి కొత్త గవర్నమెంట్ హస్పటల్‌కు వెళ్ళుటకు మరో ఆటో ఎక్కి వెళ్ళుచుండగా, ఆటోలో ఆమె భర్త ఆరోగ్య పరిస్థితి గురించి ఫోన్‌లో డబ్బులు లేక ఆమె పడుతున్న ఆర్ధిక ఇబ్బందుల గురిచి ఆమె భంధువులకు చెప్పుచుండగా, ఆ మాటలు విన్న ఆటో డ్రైవర్ రంగ బాబు ఆమెతో మాటలు కలిపి అతనికి నాలుగు ఆటోలు ఉన్నాయి అని, నీ భర్త చికిత్సకు కావలసిన ఆర్ధిక సాహోయం చేస్తానని నమ్మ బలికి పిర్యాదితో పాటు హస్పటల్ కు వచ్చి ఆమె భర్తను రంగ బాబు దూరంనుంచి చూచి మరల తిరుగు ప్రయాణంలో పిర్యాదిని అతని ఆటోలో ఎక్కించుకుని రాత్రి 8గం॥ల సమయంలో ఆమెతో నమ్మకంగా మాట్లాడుతూ రామవరప్పాడు మీదుగా కేసరపల్లి నుంచి ముస్తాబాదు వెళ్ళు రోడ్డులోని పోలాలలోకి తీసుకుని వెళ్ళి పిర్యాది ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా ఆమెను లోబరుచుకుని మూడు సార్లు రంగ బాబు బలాత్కారం చేసినట్లు విచారణలో తేలింది. వెంటనే అతన్ని అదుపులోనికి తీసుకుని అరెస్టు చేయడం జరిగింది.

నిందితుడు ఫిర్యాదికి రాముగా పరిచయం చేసుకోవడం ద్వారా, ఆమె తన ఫిర్యాదులో, తనని, మెసం చేసినవాడి పేరు రాముగా పేర్కొంది.

బాధితురాలు తనని మోసం చేసిన వివరాలు ప్రసార మాధ్యమాల ద్వారా తనను మోసం చేసిన వ్యక్తి వివరాలు చెప్పడం వలన, నిందితుడు, పారిపోవడానికి సిద్దపడ్డాడు. కాని పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి, బాదితురాలు చెప్పిన సాక్ష్యాలను క్షుణంగా అధ్యయనం చేసి, టెక్నికల్ ఎవిడెన్స్‌లను ఉపయోగించుకుని అతి తక్కువ వ్యవదిలో ముద్దాయిని గుర్తించి ఈ రోజు అనగా ది.26.05.2017న అరెస్టు చేయడం జరిగింది. మరియు నిందితుడు ఉపయోగించిన ఆటోను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

---xx---